క్లుప్తంగా

ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా చూడాలి



కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న మాజీ కౌన్సిలర్

నిజామాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేస్తున్నారని మాజీ కౌన్సిలర్ హజారా బేగం అన్నారు. కబ్జాదారులపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన



అధికారులకు సూచనలిస్తున్న అదనపు కలెక్టర్

సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్, కొండూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ బుధవారం పరిశీలించారు. కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ధాన్యం అమ్మిన రైతుల వివరాలను వెంటనే ఆన్‌లైన్ నమోదు చేయాలని, డబ్బులు త్వరగా ఇప్పించేలా చూడాలన్నారు. డీఆర్డీవో సాయాగౌడ్, డీసీవో శ్రీనివాస్‌రావు, డీపీఎం సాయిలు, సిబ్బంది ఉన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు

నిజామాబాద్ రూరల్: మండలంలోని ఆకుల కొండూర్‌లో వారం రోజులుగా జీజీ కాలేజీకు చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు నిర్వహిస్తున్న శిబిరం బుధవారం ముగిసింది. వారం రోజులుగా వలంటీర్లు గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. గ్రామస్తులకు బెట్టింగ్ వల్ల కలిగే నష్టాలపై, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. అనంతరం వలంటీర్ల సేవలను జీపీ కార్యదర్శి ఉమ, గ్రామ పెద్దలు సుమన, గణేశ్, దేవదాసులు అభినందించారు. అధ్యాపకులను సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్ రంగరత్నం, జయప్రసాద్, ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటరమణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్యాకేజీ21(ఏ) పనులు త్వరగా పూర్తి చేయాలి

డిచ్‌పల్లి: జిల్లాలో నిర్మాణంలో ఉండి మధ్యలో ఆగిపోయిన ప్రాణహిత–చేవెళ్ల ప్యాకేజీ 21(ఏ) పనులను పూర్తి చేసి పంట పొలాలకు ప్రభుత్వం నీళ్లందించాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య డిమాండ్ చేశారు. బుధవారం డిచ్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 21(ఏ) ప్యాకేజీలో మోపాల్ మండలం మంచిప్ప నుంచి సిరికొండ మండలం గడ్కోల్ వరకు ఆయకట్టు స్థిరీకరణ కోసం గతంలో చేపట్టిన పనులు మధ్యలోనే ఆగిపోయాయన్నారు. దీంతో మోపాల్, డిచ్‌పల్లి, ధర్పల్లి, ఇందల్వాయి, సిరికొండ మండలాల పరిధిలోని 84వేల ఎకరాలకు సాగునీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మంచిప్ప చెరువుపై 3.5 టీఎంసీలతో నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టును గత ప్రభుత్వం పూర్తి చేయలేదని విమర్శించారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం మంచిప్ప ప్రాజెక్టు పూర్తి చేసి పంటలకు నీరందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బి దేవ స్వామి, అగ్గు చిన్నయ్య, జేపీ గంగాధర్, బి బస్సీ, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

దోపిడీ లేని సమాజం కోసం పోరాటం



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నిజామాబాద్‌అర్బన్: దోపిడీ లేని సమాజం కోసం జార్జిరెడ్డి ఎన్నో పోరాటాలు చేశారని పీడీఎస్‌యూ జిల్లా నాయకులు రాజేశ్వర్, గణేశ్ అన్నారు. జార్జిరెడ్డి వర్ధంతి ఈ నెల 14న నగరంలోని పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించే వర్ధంతి సభ పోస్టర్లను బుధవారం జీజీ కాలేజీలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సుధాకర్, నాయకులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే సమస్యలు

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం
- 8వ డివిజన్‌లో కమిషనర్ దిలీప్‌కుమార్‌తో కలిసి పర్యటన



8వ డివిజన్‌లో డ్రెయినేజీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, కమిషనర్ దిలీప్ కుమార్

సుభాష్‌నగర్: గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఇందూరులో సమస్యలు నెలకొన్నాయని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా అన్నారు. బుధవారం 8వ డివిజన్ లలితానగర్, సాయిరాంనగర్, సాయినగర్ కాలనీల్లో మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్‌తో కలిసి పర్యటించారు. కాలనీల్లో డ్రెయినేజీలు, ఓపెన్ ప్లాట్లలో పెరిగిన ముళ్లపొదలు, రోడ్ల వ్యవస్థను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలోని అన్ని డివిజన్లలో అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, వాటిని అధికారులతో కలిసి పరిశీలిస్తూ త్వరలోనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. డివిజన్‌లో రోడ్లు, డ్రెయినేజీ సమస్యలు క్లిష్టతరంగా మారాయని, వర్షాకాలంలో స్టామ్ వాటర్, డ్రెయినేజీ కారణంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు సూచించారు. వానాకాలం లోపే బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, లింక్ రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని, డ్రెయినేజీల నిర్మాణం, యూజీడీ పనులు పూర్తి చేయాలన్నారు. డ్రెయినేజీ సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ నిధులతో అమృత్–2 కింద యూజీడీ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. అవసరమైన చోట వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, పార్కులను శుభ్రం చేసి ఓపెన్ జిమ్‌లను అందుబాటులో ఉంచాలన్నారు. కాలనీల్లో కుక్కలు, కోతుల బెడద అధికంగా ఉందని, పిల్లలు, వృద్ధులపై తరచూ దాడులకు పాల్పడుతున్నాయని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటి నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. వారి వెంట మున్సిపల్ ఈఈ మురళీ మోహన్‌రెడ్డి, అడిషనల్ మున్సిపల్ కమిషనర్ జయకుమార్, ఏఈ భూమేశ్, బీజేపీ నాయకులు నాగరాజు, అంబదాస్, శంకర్, చంద్రశేఖర్, సాగర్ తదితరులు ఉన్నారు.

ప్రజా సేవ చేయడం అదృష్టం



మధుసూదన్‌రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు, ఏఎన్‌ఎంలు, సిబ్బంది

మోపాల్: ప్రజలకు పంచాయతీ కార్యదర్శిగా రెండేళ్ల పాటు సేవ చేసే అవకాశం రావడం ఓ అదృష్టమని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న మధుసూదన్‌రెడ్డికి వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, ఏఎన్‌ఎంలు, మల్టీపర్పస్ వర్కర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు ఆయనను ఘనంగా సన్మానించారు.

అనంతరం మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామస్తులు, వీడీసీ, పంచాయతీ సిబ్బంది, అధికారుల సహకారంతో రెండేళ్లపాటు విధులు నిర్వర్తించానని, అధికారులకు బదిలీలు సహజమన్నారు. అందరి సహకారం ఎన్నటికీ మరువలేనని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, ఏఎన్‌ఎంలు, గ్రామస్తులు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు



మల్లారం తండాలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్

నిజామాబాద్ రూరల్: రైతులు పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ముత్తకుంట సింగిల్ విండో చైర్మన్ పైస స్వామి సూచించారు. బుధవారం రూరల్ మండలంలోని మల్లారం తండాలో ప్రాథమిక వ్యవసాయ సంఘం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సన్నాలు పండించడానికి రూ. 500 బోనస్ ఇస్తోందని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు, సీఈవో, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బందారం కథల్లో తెలంగాణ జీవనం



నందిని సిధారెడ్డిని సన్మానిస్తున్న రచయితలు, కవులు

నిజామాబాద్ రూరల్: నందిని సిధారెడ్డి కథల్లో తెలంగాణ జీవితం ప్రస్ఫుటంగా కనిపిస్తుందని తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్ అన్నారు. సిధారెడ్డి రచించిన బందారం కథల పుస్తకాన్ని సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం రాత్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిధారెడ్డి కవిత్వం, ఏ కథలు రాసినా వాటి నిండా తెలంగాణ జీవనం కనిపిస్తుందని అన్నారు.

ఈ కథా సంపుటిలోని పాత్రలు తెలంగాణ గ్రామాల్లో చాలా చోట్ల కనిపిస్తాయని, తనకు నిజ జీవితంలో ఎదురైన మనుషుల స్వభావాలను వాటి ద్వారా ఆనాటి తెలంగాణ జీవితాన్ని ఆయన తన కథల్లో అద్భుతంగా ఆవిష్కరించారని అన్నారు. త్వరలో బందారం కథలు పుస్తక పరిచయ సభను నిజామాబాద్ తెలంగాణ రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అనంతరం సిధారెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాళేశ్వరం శంకరం, కవిత, కల్వకోట రంగాచారి, కవులు, రచయితలు తదితరులు పాల్గొన్నారు.

'గావ్ చలో బస్తీ చలో'ను విజయవంతం చేయాలి



సిరికొండలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

సిరికొండ: కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపట్టిన గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా నాయకుడు నాయుడు రాజన్న కోరారు. మండల కేంద్రంలో కార్యక్రమ అమలుపై బుధవారం సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో స్వచ్ఛతా అభియాన్ నిర్వహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారులతో చర్చించాలని, బీజేపీ జెండాలతో గ్రామాల్లో ఊరేగింపులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, బాబురావు, గోవింద్, రంజిత్‌రెడ్డి, లింబాద్రి, కిరణ్, మారుతి, రాజేందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

మోపాల్: మండలంలోని ముదక్‌పల్లి ప్రైమరీ స్కూల్‌లో ఐదో తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ పార్టీ కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దేవిక, ఉపాధ్యాయులు ప్రేమ్‌లాల్, భారతి, జ్యోత్స్న, పుష్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయంలో ముగిసిన ఉత్సవాలు



అన్నదానం చేస్తున్న సభ్యులు

సిరికొండ: మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో కొనసాగుతున్న ఆలయ వార్షికోత్సవాలు బుధవారం ముగిశాయి. ఆలయంలో యజ్ఞం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొండగట్టుకు పాదయాత్ర



పాదయాత్రగా వెళ్తున్న దీక్షాపరులు

సిరికొండ: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధికి మండల కేంద్రం నుంచి అంజన్న మాలధారులు పాదయాత్రగా వెళ్లారు. మండల కేంద్రంలోని లొంక రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఇరుముడులు ధరించి బుధవారం పాదయాత్ర ప్రారంభించారు. స్వాములు సంతోష్, గోపి, ప్రవీణ్, సాయి, ధర్మపురి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పడకల్ నుంచి..



పడకల్ నుంచి కొండగట్టుకు వెళ్తున్న భక్తులు

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన భక్తులు కొండగట్టుకు కాలినడకన బయలుదేరి వెళ్లారు. కొండగట్టులో ఈ నెల 12న నిర్వహించే హనుమాన్ జయంతి ఉత్సవాలకు హాజరుకానున్నట్లు వారు తెలిపారు. సుమారు పది మంది భక్తులు కాలినడకన బయలుదేరి వెళ్లారు. ప్రతి ఏడాది కొండగట్టుకు నడుచుకుంటూ వెళ్తామని వారు తెలిపారు.

రేపు జ్యోతీబాపూలే జయంతి

నిజామాబాద్‌నాగారం: జిల్లా కేంద్రంలో ఈ నెల 11న నిర్వహించే మహాత్మా జ్యోతీబా పూలే జయంతి వేడుకలను బీసీలందరూ విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ కోరారు. నగరంలోని వినాయక్‌నగర్‌లో ఉన్న హనుమాన్ జంక్షన్ వద్ద పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ నెల 11న నిర్వహించే జయంతి వేడుకల కార్యక్రమానికి సంబంధించి సభ్యులతో సమావేశం నిర్వహించారు. వేడుకలను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బుస్స ఆంజనేయులు, దర్శనం దేవేందర్, కరిపె రవీందర్, కొయ్యాడ శంకర్, చంద్రమోహన్, కోడూరు స్వామి, శ్రీలత, బగ్గలి అజయ్, విజయ్, మురళి, నర్సయ్య, విష్ణు, బాలన్న, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్

పెంచిన ధరలను తగ్గించాలి



ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

సిరికొండ: సామాన్యుడి నడ్డి విరిచేలా కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రో ధరలను వెంటనే తగ్గించాలని ప్రగతిశీల మహిళా సంఘం ఆర్మూర్ డివిజన్ అధ్యక్షురాలు పిట్ల రమ డిమాండ్ చేశారు. ధరల పెంపును నిరసిస్తూ మండల కేంద్రంలో ప్రధాని దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. పదకొండేళ్లుగా మోదీ సర్కార్ సంపన్నులకు కొమ్ముకాస్తు పేదలపై పన్నుల పేరిట ఎనలేని భారం మోపుతోందని విమర్శించారు. నాయకులు రమేశ్,పుష్పలత, జమున, గంగామణి, లత, రాజమణి, రమేశ్, లింబాద్రి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్‌లో సీపీఎం నాయకులు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు మాట్లాడుతూ.. కేంద్రం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. పేదలపై పన్నుల పేరిట ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో నాయకులు నూర్జహాన్, విఘ్నేశ్, సుజాత, కటారి రాములు పాల్గొన్నారు.

ధరల పెంపును నిరసిస్తూ ధర్నా..

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని ఐద్వా ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. జిల్లాకేంద్రంలోని నాగారం గోశాల వద్ద ఐద్వా నాయకులు నిరసన తెలిపారు. ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 400 ఉన్న గ్యాస్ ధరను రూ.1100కు పెంచిందని విమర్శించారు. పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీదేవి, రేఖ, లతా, సత్యశీల, విమల, లక్ష్మి, రుక్కుంబాయి, కవిత, భూలక్ష్మి, శాంతాబాయి పాల్గొన్నారు.



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి



జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

నిజామాబాద్ సిటీ: విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణురాజ్ అన్నారు. ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో బుధవారం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేణురాజ్ మాట్లాడుతూ.. 1971లో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎన్ఎస్‌యూఐను ఏర్పాటు చేశారని అన్నారు. పార్టీలో ఎంతో మంది ఉన్నతపదవులు అధిరోహించిన వారు ఎన్ఎస్‌యూఐ నుంచి వచ్చిన వారే ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

నిజామాబాద్ సిటీ: ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నగరంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రాష్ట్ర నాయకుడు దత్రాద్రి, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెయూలో..



జెండా ఆవిష్కరిస్తున్న అధ్యక్షుడు సాగర్‌నాయక్

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ విశ్వవిద్యాలయంలో బుధవారం ఎన్ఎస్‌యూఐ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. వర్సిటీ అధ్యక్షుడు సాగర్‌నాయక్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎదుట జెండాను ఆవిష్కరించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ మామిడాల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎన్ఎస్‌యూఐ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. విద్యార్థి జీవితంలో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలంటే యూనివర్సిటీల్లో విద్యార్థి సంఘాలను ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మణ్ చక్రవర్తి, ప్రొఫెసర్ కనకయ్య, పీఆర్‌వో పున్నయ్య, అధ్యాపకులు సంపత్, నాయకులు మహేశ్, శివప్రసాద్, నవీన్, జనార్దన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	92,000	వెండి(కిలో)	94,000
22 క్యారెట్స్	84,915	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్స్‌డ్	200
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	40	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	60	80
బీరకాయ	50	70	దోసకాయ	25	50
దొండకాయ	40	60	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	80	120	గోబిగడ్డ	12	24
కాకరకాయ	50	90	గోబిపువ్వు	40	60
వంకాయ	12	24	బీట్‌రూట్	20	40
పాలకూర	25	50	కరివేపాకు	70	120
మెంతికూర	60	90	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	60	80
పుదీనా	50	80	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్స్)

స్క్రీన్-1	ఆదిత్య-369-11.00
	మ్యాడ్ స్క్వేర్-1.30, 7.30, 10.30
స్క్రీన్-2	రాబిన్‌హుడ్-1.30,7.30-శారీ-4.30
	ఎల్‌వైఎఫ్-10.30
	ఎల్-2 ఎంపురాన్(తెలుగు)-4.20, 10.30
స్క్రీన్-3	సికందర్(హిందీ)-11.00,1.40, 4.30, 7.30, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సికందర్(హిందీ)-10.40, 4.35 ఎ మైన్‌క్రాఫ్ట్ మూవీ (3డీ ఇంగ్లీష్)-2.15, 8.10, 10.30
స్క్రీన్-2	ఎ మైన్‌క్రాఫ్ట్ మూవీ(3డీ ఇంగ్లీష్)-10.55 రాబిన్‌హుడ్-1.55 మ్యాడ్ స్క్వేర్-4.25, 10.10 సికందర్(హిందీ)-7.10
స్క్రీన్-3	సికందర్(హిందీ)-10.30, 1.30, 4.30, 10.35 ఎల్‌వైఎఫ్-7.30
స్క్రీన్ -4	వృషభ-11.00 -శారీ-2.00 28సీ-4.50 -రాబిన్‌హుడ్-7.15 ఆదిత్య369-10.25
లలితామహల్ కోర్ట్, దేవి	రాబిన్‌హుడ్
నటరాజ్	షణ్ముఖ, విజయ్ మ్యాడ్ స్క్వేర్